# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 8 డిసెంబర్ 2024 | ■ 11 పేజీలు




ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో..

## ముగిసిన రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శన

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు



ఆదిలాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో

## ప్రజాపాలన విజయోత్సం

■ అత్యవసర సమయంలో ఉపయోగించే ఆయుధాల ప్రదర్శన

■ శాంతి భద్రతల పరిక్షణే పోలీసుల ధ్యేయం : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

■ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్, పోలీసు అధికారులు

■ వివిధ స్టాల్స్ ఏర్పాటు ■ ఆకట్టుకున్న పోలీసు జాగిలాల ప్రదర్శన..



బీఆర్ఎస్ విద్యా వ్యవస్థను

## నిర్వీర్యం చేసింది

■ విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

■ విద్యాశాఖ కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్

ట్రాఫిక్ విధుల్లో

## మందు బాబులు





## కల్లాల్లో ధాన్యం..

# కళ్లలో దైన్యం!

■ కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పల నిల్వలు ■ సైక్లోన్ ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షం..

■ కల్లాల్లో తడిసిముద్దయిన ధాన్యం.. ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షాలతో దెబ్బతిన్న ధాన్యం

■ కల్లాల్లో ఆరబోసిన ధాన్యం నీటి పాలు.. ■ దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ■ ఆసిఫాబాద్‌లో దంచికొట్టిన వానక

■ నిర్మల్ జిల్లా ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో మూడు రోజులుగా ఎక్కడో ఒకచోట కురుస్తున్న అకాల వర్షాలు..

■ అకాల వర్షాలతో పొలాల్లోనే రాత్రింబవళ్లు కాపలాకాస్తూ కాలం వెళ్లదీస్తున్న రైతులు

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన సమయంలో ఏదో ఓ రకంగా రైతులు నష్టపోతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై కొనుగోళ్లు జరుగుతున్నా.. కొన్ని చోట్ల వడ్లు కల్లాల్లోనే మూలుగుతున్నాయి. దీంతో పొలాల్లోనే రైతులు రాత్రింబవళ్లు కాపలాకాస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. మరోపక్క సైక్లోన్ ప్రభావంతో వాతావరణంలో వచ్చిన మార్పులతో అకాల వర్షాలు కురుస్తున్నాయి.. దీని ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో మూడునాలుగు రోజులుగా ఎక్కడో ఒకచోట కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిపోతుంది. వర్షం కొద్దిగా తగ్గగానే కవర్లు తీసి ధాన్యం ఆరబెట్టడం, వర్షం రాగానే మళ్లీ కవర్లు కప్పడం పనిగా మారింది. దీంతో రైతులు నిద్రాహారాలు మాని ధాన్యాన్ని కాపాడుకునేందుకు పడరాని కష్టాలు పడుతున్నారు.

*భూమి మీద కొన్ని వేల రకాల పక్షి జాతులు ఉన్నాయి.. మనుగడ సాగించేందుకు పక్షులు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తుంటాయి. కవ్వాల్ టైగర్‌జోన్‌కు సైతం ఏటా శీతాకాలంలో ఇతర ప్రాంతాల నుంచి వివిధ రకాల పక్షులు వలస వస్తుంటాయి.. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఆసియాసిలోని ఇతర దేశాల నుంచి పక్షులు అతిథులుగా వస్తున్నాయి.. ఈ పక్షులు శీతాకాలంలో ఇక్కడే ఉండి తమ సంతతిని పెంచుకుని తిరిగి వాటి ప్రాంతాలకు వెళ్తాయి.. కవ్వాల్ పులుల రక్షిత ప్రదేశంలో 300లకు పైగా పక్షి జాతులున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు 200 రకాల పక్షులు వచ్చినట్లు గుర్తించినట్లు చెబుతున్నారు. వలస పక్షుల విశేషాలపై 'ప్రభాత సమాచారం' ఆదివారం ప్రత్యేక కథనం.*



సండే స్పెషల్



## నైజీరియా నుంచి..

# చుట్టాలొచ్చారోచ్

■ కవ్వాల్ టైగర్‌జోన్‌లో కిలకిలలు ■ ఏటా శీతాకాలంలో ఇరత దేశాల నుంచి వలస

■ అటవీ ప్రాంతంలో 300 రకాల పక్షులు ■ జనవరి వరకు వలస పక్షుల సందడి

■ శీతాకాలంలో సంతతిని పెంచుకోవాడానికి వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి

■ కవ్వాల్ అభయారణ్యం, కడెం ప్రాజెక్టు, కాగజ్‌నగర్ ప్రాంతాల్లో ఆవాసం

■ ఇప్పటికే జిల్లాకు చేరుకున్న ఔత్సాహికులు

■ కొత్త పక్షి జాతులు కనుగొనడమే లక్ష్యం

■ పక్షి జాతుల సంరక్షణపై అటవీ అధికారుల దృషి



### ఆదిలాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రజా పాలన విజయోత్సం

- అత్యవసర సమయంలో ఉపయోగించే అత్యధునిక ఆయుధాల ప్రదర్శన
- శాంతి భద్రతల పరిక్షణే ధ్యేయం : ఎస్పీ గౌస్ ఆలం
- కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్..
- ఆకట్టుకున్న పోలీసు జాగిలాల ప్రదర్శన..

**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పాలన ప్రారంభమై ఒక సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలను చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేకూర్చాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ విజయోత్సవ కార్యక్రమాలను శనివారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్ ముఖ్యాతిథులుగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ మొక్కను అందజేసి స్వాగతం పలికి వేదికపై ఆహ్వానించారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని అతిథులు ప్రజలు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఆలపించారు. అనంతరం పోలీస్ డిపార్ట్మెంట్‌లో వినియోగించే 100 డైల్ బ్లూ కోర్ట్ వాహనా లతో, నూతనంగా పోలీసు వ్యవస్థకు వచ్చిన వాహనాలను అత్యవసర సమయాలలో వినియోగించే వజ్ర, ముఖ్య అతిథి ప్రయాణించే బుల్లెట్ రెసిస్టెన్స్ వాహనాలను ప్రదర్శించారు. అనంతరం పాఠశాలల విద్యార్థుల సమక్షంలో పోలీసుల ఆధ్వర్యంలో వివిధ సందర్భాలలో వినియోగించే సంగీత పరికరాలతో కూడిన బృందంతో కళా ప్రదర్శనను నిర్వహించారు. అలాగే డాగ్ స్క్వాడ్ బృందంతో వివిధ సందర్భాలలో పోలీసు జాగిలాలు చేసే విధులు, మాదకద్రవ్యాలను గుర్తించడం, మందు పదార్థాలను గుర్తించడం లాంటి ప్రదర్శనలు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లలో జిల్లా పోలీసులు వినియోగించే అత్యాధునిక ఆయుధాల ప్రదర్శన, ఆపత్కాల సమయంలో అత్యవసరంగా స్పందించే డిడిఆర్ఎఫ్ బృందాల పనిముట్ల ప్రదర్శన, పోలీసు కళాబృందం మ్యూజిక్ పార్టీ కళా ప్రదర్శన స్టాల్, బాంబు డిస్పోజల్ టీం, మాదకద్రవ్యాల అవగాహనతో కూడిన స్టాల్, జిల్లా వ్యాప్తంగా పట్టుకున్న గంజాయి గంజాయి నిర్మూలన అవగాహనపై స్టాల్, షీ టీం యొక్క విధులను తెలియజేస్తూ ఉన్న స్టాల్, సైబర్ క్రైమ్ పై అవగాహనతో కూడిన ఒక స్టాల్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, ఫింగర్ ప్రింట్స్ పనిచేయు తీరు, ట్రాఫిక్ నియమాలపై ఉన్న తీరుపై స్టాల్స్‌ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

#### శాంతిభద్రతల పరిరక్షణకు కృషి...

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సంవత్సరం పార్లమెంటు ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలతో జరగకుండా పూర్తి చేయడం జరిగిందని, ప్రభుత్వం పోలీసు శాఖ పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి హెూంగార్డులకు రోజుకు ఒక వెయ్యి రూపాయల జీతాన్ని ప్రకటించడం హర్షనీయమని తెలియజేశారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రశాంత వాతావరణంలో ప్రజలకు భద్రత, రక్షణ చర్యలను చేపడుతున్నట్లు తెలియజేశారు. మారుమూల ఆదివాసి గిరిజనులకు వైద్య సదుపాయాలు అందించాలని మెగా మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేస్తూ వైద్య సేవలను మరింత దగ్గర చేయడం జరిగిందని తెలిపారు. ఆదివాసి యువత అభివృద్ధి చెంది క్రీడలలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని క్రీడా సామాగ్రిని అందజేసి జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహించడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ బారిన పడిన బాధితులకు రూ.17 లక్షల వరకు తిరిగి వారి అకౌంట్లకు చేరే విధంగా న్యాయశాఖ సహకారంతో న్యాయం చేకూర్చడం జరిగిందని తెలిపారు. సంఘవిద్రవశక్తుల ప్రారంభం నిర్వీర్యం చేస్తూ గత నెలలో నాలుగు పిస్టర్లను ను 8 మాక్సిన్ లను 18 లైవ్ రౌండ్ లను



స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం దొంగతనాల నివారణకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన ఒక వీడియో సిడిని, సైబర్ క్రైమ్ బారిన పడకుండా పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, అదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలదేవి, డిసిసిబి చైర్మన్ అడి భోజారెడ్డి, జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులు, అదనపు ఎస్పీ బి సురేందర్ రావ్, డీఎస్పీలు ఎల్.జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, బి.సురేందర్ రెడ్డి, హసిబుల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి.మురళి, ఎన్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



### ఆనంద్ మేళ సిల్వర్ జూబ్లీ పోస్టర్లను

## ఆవిష్కరించిన కలెక్టర్



**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఏడాది జనవరి ఒకటో తేదీన కాగజ్ నగర్ లో నిర్వహించే ఆనంద్ మేళా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించి కరపత్రాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రె ,జిల్లా కేంద్రంలోని ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఆనంద్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఆనంద్ మేళా నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ ఏడాదితో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తూ అవార్డులు, పురస్కారాల ను అందజేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనలనుకున్న కళాకారులు 20వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గాయకుడు ఇర్ఫాన్, మోక్షిత డాన్స్ అకాడమీ సేవ సమితి అధ్యక్షుడు, డాన్స్ మాస్టర్ సంతోష్ పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యేపై ఆదిలాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు



**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
వెల్మ కులస్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రంగినేని మనిషా పవన్ రావ్ డిమాండ్ చేశారు. శనివానం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో షాద్ నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్సైకు ఫిర్యాదును అందించారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం కూడా ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రంగినేని మనిషా, పవన్ రావ్ మాట్లాడుతూ.. షాద్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెల్మ కులస్తులను చులకన చేసేల మాట్లాడడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ లో వెల్మ కులస్తులు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా కేసీఆర్ అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమించడంతోనే స్వరాష్ట్రం సాధ్యమైందన్నారు. బాధ్యతయుత పదవీ ఉండి అన్ని వర్గాలను సమానంగా చూస్తామని ప్రమాణం చేసిన ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెల్మ సంఘం అధ్యక్షుడు జగన్నాథ్, రోకండ్ల రమేష్, ప్రభాకర్ రావ్, భారత్, ముకుంద్రరావు, రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై బీజేపీ శ్రేణుల బైక్ ర్యాలీ

**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ఏడాది పాలన గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎలాంటి తేడా లేదని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శనివారం ఎస్టీయూ భవనం వద్ద కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై చార్జ్ షిట్ ను విడుదల చేశారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కాంగ్రెస్ వైఫల్యాలపై నినాదాలు చేస్తు సాగింది. అధికారంలోకి రాకముందుకు కాంగ్రెస్ అనేక హామీలను ఇచ్చిందని, ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అధికారంలోకి వచ్చాక అమలు చేయలేదని ఎమ్మెల్యే పాయల శంకర్ ఆరోపించారు. రైతులకు రుణామాఫీ, రైతు బంధు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పింఛన్ తదితర వాటిని గాలికి వదిలేసిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల హాయంలో ఏడు లక్షల కోట్ల అప్పులుంటే కాంగ్రెస్ ఏడాది పాలతో లక్ష 20 వేల కోట్ల అప్పులు చేసిందన్నారు. పాలనలో కాకుండా కాంగ్రెస్ అప్పుల్లో పోటీ



పడుతుందన్నారు. బీసీలకు బడ్జెట్ కేటాయిస్తామని ఎన్నికల ముందు సీఎం అనేక హామీలు ఇచ్చి మొండి చెయ్యి చూపించారని మండిపడ్డారు. ఎం సాధించారని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మనంద్, ఆధినాథ్, నగేష్, ముకుంద్, దినేస్ మటోలియ, రఘుపతి, ధోని జ్యోతి, ఆకులప్రవీణ్ ఉన్నారు.



## అభివృద్ధి పనులకు భూమిపూజ

**భీమిని, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
భీమిని మండలం కేస్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు భూమి పూజ శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ, అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ, పలు సీసీ రోడ్లకు పనులకు హరీష్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పొతరాజుల బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి నర్సింగ్ రావు, చిలుముల శంకర్, మండల అధ్యక్షులు ధనుంజయ్, దామోదర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, చంద్రకుమార్, లింగమూర్తి, పోచయ్య, మల్లేష్, శ్రీనివాస్, ధర్మయ్య, సతీష్, సంఘదీప్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**తాండూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మాదారం టౌన్ షిప్ లో శనివారం ఉదయం విద్యుత్ షాక్ తగిలి పులుగం సుమలత (35) అనే మహిళ మృతి చెందింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం సుమలత భర్త తిరుపతి పాలు పోసేందుకు బయటకు వెళ్లారు. సుమలత ఇనుప తీగల పై బట్టలు ఆరేస్తుండగా షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.








# సైనికుల త్యాగాలను ప్రతీ ఒక్కరు స్మరించుకోవాలి

## సాయుధ దళాల పతాక దినోత్సవంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** దేశరక్షణలో ప్రాణాలు కొల్పోయిన సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలో సైనికుల త్యాగాలకు గుర్తుగా సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలి విరాళంతో పతాక నిధి సేకరణను ప్రారంభించారు. అనంతరం రక్షణలో వీరమరణం పొందిన సైనికుల తల్లులను సత్కరించారు. ఇందులో భాగంగా వివిధ కారణాలతో మరణించిన సైనికుల కుటుంబ సభ్యులకు రూ.మూడు లక్షల చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఆర్మీ, నేవీ, వైమానిక దళంలోని పరాక్రమ సభ్యులను అమరవీరులను గౌరవించే మార్గంగా భారత దేశం ప్రతి సంవత్సరం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ రోజు వారి త్యాగాలను, దేశ శాంతి, స్వేచ్ఛ, భద్రతను పరిరక్షించడంలో అచంచలమైన అంకిత భావాన్ని గౌరవిస్తుందన్నారు. మన సైనికులు, అనుభవజ్ఞులు, భారత సాయుధ దళాల అమర వీరుల స్మారకార్థం, డిసెంబర్ 7వ తేదీని ప్రతి సంవత్సరం సాయుధ దళాల జెండా దినోత్సవంగా నిర్వహిస్తాని అన్నారు. దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించే సైనిక సేవల సభ్యులకు మద్దతు, ప్రశంసల ప్రదర్శనగా జరుపుకుంటారు. సాయుధ దళాల సిబ్బంది , వారి కుటుంబాల శ్రేయస్సు కోసం నిధుల సేకరణ రోజు యొక్క మరొక అంశం. ఈ సందర్భంగా మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి 3 లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్సీసీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది, కలెక్టర్‌కు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రాత్రి పగలు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనం గడుపుతున్నమని, సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవ భావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణలో ప్రాణాలు కొల్పోయిన సైనికుల కుటుంబాలకు ఆర్థికంగా సహకరించేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రజలు, విద్యా సంస్థల నుంచి ఎన్సీసీ కెడెట్లు హుండి బాక్సుల ద్వారా విరాళాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు కూడా దేశంతో పాటు ప్రజల రక్షణ కోసం వీరమరణం పొందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్ దాస్, జనరల్ కార్యదర్శి దేవన్న, అభయ్ కుమార్, ఎన్సీసీ కెడెట్లు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆయంలో పూజలు చేసిన అల్లోల

**జన్నారం, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఇంధన్‌పల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో శనివారం మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చ కులు హరి కృష్ణ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని హను మాన్‌రె కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



# మార్కెట్ యార్డును సందర్శించిన సీపీఎం బృందం

**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని మార్కెట్ యార్డును సీపీఎం పార్టీ ఏరియా కమిటీ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లను, తేమ శాతాన్ని పరిశీలించారు. అలాగే రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ సెక్రటరీ శ్రీకాంత్ తో మాట్లాడుతూ మార్కెట్ సమస్యలపై సీపీఎం బృందం చర్చలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం సభ్యులు లంక రాఘవులు మాట్లాడుతూ.. రైతులు అనేక రకాల మోసాలకు గురవుతున్నారన్నారు. రైతుల పట్ల తీవ్రదోపిడి జరుగుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి పెట్టడం ఎక్కువ, వచ్చే గిట్టుబాటు తక్కువ వస్తుందన్నారు. మార్కెట్‌కు కోట్లా ఆదాయం వచ్చిన, రైతులకు కనీస సౌకర్యాలు లేవని వాపోయారు. సీసీఐ కొనుగోళ్లలో అనేక నిబంధనలు రైతులకు నష్టం కలిగించేలా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం బృందం నాయకులు డి.స్వామి, గంగారాం, గంగారాం, స్వామి పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో డబ్బులు తీసుకొని ప్రమోషన్లు ఇస్తున్నారు?

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** ఆయాల ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని, అర్హులైన వారందరిని నుండి దంఖాస్తులు స్వీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని చోట్ల అర్హులకు అన్యాయం జరిగినట్టు తెలిసిందని, అధికారులు డబ్బులు తీసుకోని ప్రమోషన్లు ఇస్తున్నట్టు అభ్యర్థులకు అనుమానంగా ఉన్నదని పేర్కొన్నారు. వీటన్నింటిని నివృత్తి చేస్తూ, అర్హులైన వారందరి నుండీ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. మెరిట్ లిస్ట్ బహిర్గతం చేయాలని కోరారు. అభ్యంతరాలకు కనీసం మూడు రోజులు గడువు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సమక్షంలో సెలెక్టన్లు జరగాలన్నారు. అప్పుడే పారదర్శకంగా జరిగినట్టు అభ్యర్థులు భావిస్తారని స్పష్టం చేశారు. ఐసీడీఎస్ అధికారులపై అనుమానాలు వస్తున్నా నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని అర్హులైన అభ్యర్థులకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# మంత్రి హామీ మేరకు ఆటోల బంద్ వాయిదా




**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** రాష్ట్రవ్యాప్తంగా ఆటో, టాక్సీ, క్యాబ్‌ల బంద్‌కు పిలుపునివ్వగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి చర్చలు జరుపుదామని చెప్పడంతో తాత్కాలికంగా వాయిదా వేశామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్ తెలిపారు. శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఆటోల అడ్డా వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఆటో కార్మికులు, డ్రైవర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి చెప్పడంతో బంద్‌ను వాయిదా వేశామన్నారు. ముఖ్యంగా ప్రతినెల 5 నుంచి 6 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. కార్మికులు అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. చర్చలు సానుకూలంగా లేకపోతే ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం..

**నిర్మల్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ పోటీలను చించోలి (బి) గ్రామంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అతిథులుగా డీపీఓ, ఎంపీడీఓ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, గ్రామపంచాయతీ సెక్రటరీ, తదిరతులు పాల్గొన్నారు.





# ఆదివాసీ పోరాట దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**బెజ్జూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 9న ఇంద్రవెల్లిలో రగల్ జెండా వద్ద ఆదివాసీ పోరాట దినోత్సవం సభ పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడేందుకు, అదే విధంగా ఇంద్రవెల్లిలో రాష్ట్ర నాయకులు మును ముందు జరగబోయే కార్యాచరణ మరియు కార్యక్రమాలు తెలియజేయడం జరుగుతుంది. కావున 9 తెగల ఆదివాసీ ప్రజలు, నాయకులు, మహిళలు, యువకులు అందరుకూడ ఇంటికొక్కరు పెద్ద ఎత్తున తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజల సౌకర్యార్థం..

## బస్టాండ్ పున:ప్రారంభం

**ఇచ్చోడ, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారిందని, బస్సులను బస్టాండ్‌లో కాకుండా రోడ్డుపై ఆపడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇదే సమయంలో ప్రధాన రోడ్డు పనులు కొనసాగుతుండటంతో తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా ఆర్టీసీ అధికారుల సహకారంతో ఇచ్చోడ బస్టాండ్ ను పునప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న చిరు వ్యాపారస్తులతో మాట్లాడుతూ బస్టాండ్ వద్ద వ్యాపారం బాగుందా బయట బాగుందా అని అడిగి తెలుసుకున్నారు.

## కార్మికునికి ఆర్థిక సహాయం..



**ఇచ్చోడ, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తమ తోటి కార్మికుడు ఇస్తారికి మండల హమాలి కార్మిక సంఘం తరపున రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదైన ఇస్తారి ఇప్పటి వరకు హాస్పిటల్లో దాదాపు రెండు 3లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, పేద కుటుంబం కావడం, అతని భార్య కూడా అనారోగ్యంతో పాలుకావడంతో తమకు తోచిన ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఇస్తారికి ఇద్దరు పిల్లలున్నారని దాతలు మానవతా ద్రుక్పథంతో సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**తిర్యాణి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం గ్రామీణ స్థాయి క్రీడా పోటీలను తిర్యాని ఎంపీడీవో మల్లేష్ జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనా రెడ్డితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం, ఆదివారం రెండు రోజులు గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 10, 11, 12,తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించే క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడల్లో నైపుణ్యం కలిగిన వారు సంబంధిత పంచాయతీ కార్యదర్శిని లేదా ఎంపిడివో కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయి,జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో అలాగే యోగ పోటీలకు క్రీడాకారులు ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, పిడిలు లక్ష్మణ్,రవి, అథ్లెటిక్స్ కోచ్ విద్యాసాగర్, క్రీడాకారులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.






## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శనివారం బెల్లంపల్లి నియోజకవర్గంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశ్విన్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. 6 గ్యారంటీలు 13 హామీలు నెరవేర్చాలి అని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్దా నిరసన కార్యక్రమం చేపట్టడం చేపట్టారు. ఈ బైక్ ర్యాలిని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ మాట్లాడుతూ ఉద్యోగాల పేరిట, నిరుద్యోగం పేరిట గత బీఆర్ఎస్ పార్టీ మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే బాటలో యువకులను, మహిళలను రైతులను,మోసం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకి నిరుద్యోగ భృతి, రైతుల రుణమాఫీ, ఉచిత గ్యాస్, 5 లక్షల భరోసా కార్డు, మండలంలో జాతీయ పాఠశాల, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు రోడ్ల మరమ్మతు, పారిశుద్య సమస్యలు నేరెవర్చే బాధ్యత కాంగ్రెస్ ఎమ్మెల్యే వినోద్ మీద ఉందన్నారు. బెల్లంపల్లి పట్టణ ప్రజలు వినోద్‌ను ప్రశ్నించాలాన్నారు.

## సంవత్సర పాలనలో పాయల్ చేసిందేమీ లేదు

- నిధులు మంజూరు చేయించడంలో విఫలం మయ్యారు..
- మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ రూపురేఖలు మార్చేల గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో రూ.కోట్ల నిధులు మంజూరయ్యాయని, తమ హయంలో మంజూరైన పనులకు కొత్తగా కొబ్బరి కాయలు కొట్టడం తప్పితే ఏడాది కిందట గెలిచిన స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది గడిచినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. తమ హయంలో ప్రారంభమైన పనులు సైతం ముందుకు సాగడం లేదని, నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోందని పేర్కొన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్, అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు నిధులు ఇప్పించలేకపోవడంతో కాంట్రాక్టర్ సామగ్రితో సహా వెళ్ళిపోయాడని అన్నారు. కేవలం అబద్ధపు మాటలు, అసత్యపు ప్రచారాలతో ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏరోడ్రం, ఎయిర్ పోర్ట్ కు అడ్డుపడుతుందని అసత్య ఆరోపణలు చేసి ప్రస్తుత ముఖ్యమంత్రిని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అన్నారు. సీసీఐ పునరుద్ధ రనపై సైతం గతంలో అనేక మార్లు కేంద్ర మంత్రులను కలిసిన ఫలితం రాలేదని, ప్రస్తుత ఎంపీ, ఎమ్మెల్యేలు ఫ్యాక్టరీ అంశాన్ని ఎందుకు ముందుకు తీసుకెల్లలేక పోతున్నారని ప్రశ్నించారు. జైనథ్ లో మినీ స్టేడియం నిర్మాణానికి గతంలోనే భూమిపూజ చేసినా తిరిగి ఎమ్మెల్యే భూమిపూజ చేయడం దేనికి నిదర్శనమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు తీసుకురాలేక ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. కలెక్టరేట్ భవనం, ఐటీ టవర్, బీసీ భవన్, బంజారా భవన్, ఆడిటోరియం వంటి అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇకనైనా అబద్ధపు మాటలు వీడి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించా లని హితవు పలికారు. సమావేశంలో రమేష్, నారాయణ, మెట్టు ప్రహ్లాద్, రాజు, గోవర్ధన్, సతీష్, గంగయ్యా, అశోక్, గణేష్, ధమ్మపాల్, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసింది

తెలంగాణ విద్యాశాఖ కమిషన్ సభ్యులు
చారకొండ వెంకటేశ్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ ప్రభుత్వము గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని తెలం గాణ రాష్ట్ర విద్యా శాఖ కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యా వ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై విద్యా శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటుపడుతున్న విద్యావ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పలు ఆశ్రమ, గురుకులాలు సందర్శించిన్నట్లు తెలిపారు. అట్టడుగు పోతున్న విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పూర్తిస్థాయిలో విద్యా వ్యవస్థను గాడిన పెడుతామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో విద్యా వ్యవస్థ పూర్తిగా



గాడి తప్పినదని దాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హాయంలో టీచర్స్, వార్డెన్లు, స్టాఫ్ నర్స్ పోస్టులను కూడా కూడా సరిగ్గా భర్తీ చేయలేదని ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వెంటనే ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం కాస్మోటిక్, డైట్ చార్జీలను కూడా పెంచలేదని కానీ ఈ ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేట్, కార్పొరేట్లకు ధీటుగా నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందేలా, వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ, గురుకులలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, విద్యార్థులు తిన్నంత రుచికరమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థికి ఇంట్లో ఉండే విధంగానే భోజనాన్ని అందించాలానే లక్ష్యంగా పెట్టుకొని ఈ ప్రభుత్వం ముందు కెళ్తుందన్నారు. అప్పటితో పోలిస్తే ఇప్పుడు విద్యా వ్యవస్థ మెరుగ్గైన స్థితిలో ఉందన్నారు. ప్రతి ఆశ్రమ, గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని కమిషన్ ఎప్పటికప్పుడు పక్కాగా సమాచారాన్ని తెలుసుకుంటుందన్నారు. ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందిన విద్యార్థిని శైలజ ఫుడ్ పాయిజన్‌తో మృ తి చెందలేదని గతంలో శైలజకు ఆరోగ్య పరంగా సమస్యలు ఉండటం వల్లే మృతి చెందిందని తోటి విద్యార్థులను తెలుసుకున్న తర్వాత తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## కవ్వాల్ అభయారాన్యాన్ని సందర్శించిన సీహెచ్‌డీ విద్యార్థులు

**జన్నారం, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి)కి చెందిన పిహెచ్‌డి విద్యార్థులు శనివారం రోజున జన్నారంలోని కవాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ సందర్శించి వన్యప్రాణుల సంరక్షణ మరియు రక్షిత ప్రాంత నిర్వహణపై, వన్యప్రాణులు వాటి ఆవాసం పై ప్రత్యక్ష పరిశోధనలు చేశారు. ఈ బృందం కవాల్ టైగర్ రిజర్వ్‌లోని గోందు గూడ, బైసన్ కుంట, మల్యాల, కావలికోట, మద్దిపడగ గిరిజనుల పునరావాస కేంద్రాలను, కామన్పల్లి వాచ్‌టవర్‌ను సందర్శించి వణ్యప్రాణులు వాటి సంరక్షణ, ఆవాసాలపై, గిరిజనుల పునరావాస కేంద్రాలను సందర్శించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించడం ఆహ్లాదకరంగా ఉందని, ఎప్పటికీ మర్చి పోలేమని తెలిపారు.








## వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో
# నైపుణ్యాన్ని పెంచేందుకు దోహదపడతాయి
### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ - ముగిసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**నిర్మల్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు .విద్యార్థి దశలోనే వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను పదును పెట్టేలా ఈ ప్రదర్శనలు ఉపయోగపడతాయని చెప్పారు.నిత్య జీవితంలో మనిషి ఎదుర్కొనే అన్ని సమస్యలకు సైన్స్ తో పరిష్కరించుకోవచ్చని సూచించారు. శనివారం రెండు రోజులుగా కొనసాగిన విద్యా వైజ్ఞానిక, ఇన్స్పైర్ ప్రదర్శనల ముగింపు సమావేశంలో ఫైజాన్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఇన్స్పైర్ ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. వయసులో చిన్నపిల్లలయినప్పటికి గొప్ప ఆలోచనతో తమ ఆవిష్కరణలను చాటి చెప్పడానికి ఈ ప్రదర్శనలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఆవిష్కరణలు ప్రజల సమస్యలు, అవసరాలను తీర్చే దిశగా ఉండాలని అప్పుడే మంచి గుర్తింపు పొందుతారని ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారని అన్నారు .విద్యార్థి దశ నుంచే ఇలాంటి ఆవిష్కరణల కోసం ప్రయత్నించడం వారిలో పోటీ తత్వాన్ని పెంచుతుందన్నారు. రాష్ట్రంలోనే గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని ,రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మరింత గొప్ప ఫలితాలను సాధించి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ గంగ్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం ఉపయోగపడే ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలకు అవసరమే సహకారాలను ఎప్పుడూ అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక ఇన్స్పైర్ ప్రదర్శనకు ఎంపికైన ఆయా ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఇఓ రామారావు ,మున్సిపల్ చైర్మన్ గంగ్రత్ ఈశ్వర్ లు ధ్రువీకరణ పత్రాలతో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ ముగింపు సమావేశ క్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని ఆకట్టుకున్నాయి.



## చిరుత దాడిలో ఆవు మృతి...
# అటవీశాఖ ఆర్థిక సహాయం



**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
చిరుత పులి దాడిలో ఆసిఫాబాద్ మండలం గంటలగూడెం అటవీ ప్రాంతంలో ఆవు మృతి చెందింది. మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు బానోత్ రాములకు చెందిన పశువులు మేత కోసం అటవీ ప్రాంతానికి వెళ్లగా చిరుత దాడి చేసి ఆవును చంపేసింది. విషయాన్ని అటవీ అధికారులకు తెలుపగా జోడేఘాట్ రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్, సెక్షన్ అధికారులు మహేందర్, చంద్రకాంత్, బీట్ అధికారులు సాదిక్, స్వప్న, మారుతీలు అక్కడికి చేరుకొని పరీక్ష చేసి చిరుత పులిగా నిర్ధారించారు. బాధితునికి అటవీశాఖ ఆధ్వర్యంలో 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ ప్రజలు పులి సంచారంకు సంబంధించిన సమాచారం ఉంటే తెలియజేయాలన్నారు. అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పులికి సంబంధించిన సమాచారాన్ని తెలుపుతామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదన్నారు. కార్యక్రమంలో ఆనిమల్ ట్రాకర్ సాయి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి
### మండల విద్యాధికారి మధుకర్..

**జైనూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని జైనూర్ మండల విద్యాధికారి మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని ఉషేగావ్, పట్నపూర్, గూడామాప్డు, జండగుడా, గ్రామాల్లోని పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని, ప్రతి రోజు మెను ప్రకారం ఆహారం ఇవ్వాలన్నారు.



# ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
### చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి




**చెన్నూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
పేదప్రజల అభ్యున్నతికి తమ వంతు సేవలు అందిస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం స్థానిక కేజీబీలో విద్యను అభ్యసిస్తు నీట్ విద్యార్థినిలకు వివేక్ యువసేన అధ్యక్షులు తనుగుల రవికుమార్ అధ్వర్యంలో నీట్ పరీక్ష పుస్తకాల పంపిణీ ఎమ్మెల్యే వివేక్ పంపిణీ చేసి కాలేజ్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని మౌనిక ను సన్మానించి ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించి ఆదర్శం గా నిలువలన్నారు. అనంతరం స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్లో గోదావరిఖని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేఘ హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రారంభించి క్యాంప్ కు హాజరైన పలువు రోగులను ఎమ్మెల్యే స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. తనుకూడ క్లబ్ మెంబర్ నేనని ప్రజలకు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ సేవలు కృషి అభినందనీయమని అన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న
# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్



**శ్రీరాంపూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులలో హాజరు శాతం తక్కువగా ఉన్న ఉద్యోగులకు ఎస్ఆర్పీ-3 గ్రూప్ ఏజెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆదేశాలతో గని అధికారులు గైర్హాజరు ఉద్యోగుల ఇంటి వద్దనే వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. 2024 వార్షిక సంవత్సరంలో 100 కన్న తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు గని మేనేజర్ కార్యాలయంలో ఇటీవల పలు సార్లు కౌన్సెలింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కాని ఉద్యోగులను గుర్తించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. గైర్హాజరు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో సంక్షేమాధికారి ఎస్ సాధన్ వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి కంపెనీ నిబంధనల మేరకు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, ఆ బాధ్యత కుటుంబ సభ్యులు స్వీకరించాలని తద్వారా కంపెనీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గుర్తింపు సంఘం బ్రాంచ్ నాయకులు మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.



## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలను అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి జన్మదిన వేడుకలను ఆలయ అర్చకుడు నాగేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి పూజలు, అష్టోత్తరాలు, అభిషేకాలు నిర్వహించారు.

## విద్యార్థిని శైలజ మృతి
# చాలా బాధకరం
### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని శైలజ మృతి దురదృష్టకరమని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా శనివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. వాంకిడి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అస్వస్థతకు గురి అయిన విద్యార్థులకు ఆసిఫాబాద్, మంచిర్యాల, హైదరాబాద్లోని ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం అందించడం జరిగిందని, ఇట్టి వైద్యానికి గిరిజన సంక్షేమ శాఖ, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ద్వారా 28 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల విద్యార్థిని శైలజకు మంచిర్యాల, హైదరాబాద్లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయడం జరిగిందని, ఈ చికిత్సకు మంచిర్యాలలో 3లక్షల రూపాయలు, హైదరాబాద్లో 10 లక్షలు రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. శైలజ అంత్యక్రియల సమయంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ నుండి 1లక్ష రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. శైలజ కుటుంబానికి ఒక ఇందిరమ్మ ఇల్లు, ఒక ఉద్యోగం, 2 లక్షలు అందించడం జరిగిందని తెలిపారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
## సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

**సారంగాపూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చేపట్టిన పథకాలు ప్రజలను ఆకర్షించాయని అన్నారు. ప్రతి గ్రామంలో ప్యాడి సెంటర్లు నిర్వహించి రైతులకు ఇబ్బంది కలగకుండా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కాగా కార్యక్రమానికి వచ్చిన మహిళలకు ముగ్గుల పోటీతో పాటు సరదా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు శ్రీహరిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య, ఉప అధ్యక్షులు విలాస్ రావు, తేజ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు అట్ల పోతరెడ్డి, నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణ వేణి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు లక్కడి శంకర్ రెడ్డి, డైరెక్టర్ లు పోతారెడ్డి, ముత్యం రెడ్డి, ముక్తార్, నాగోరావ్, పుష్పదాస్సింగ్, సారంగాపూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, ఎంబరి గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం మాధురి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
చాంద (టి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2024 క్రీడలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని, క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు. సిఎం కప్ 2024 క్రీడలలో ప్రతిభ కనబరచాలని జిల్లాకే ఆ దిశగా మండల, జిల్లా స్థాయిలో క్రీడాకారులకు వివిధ క్రీడా రంగాల్లో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధి కి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రతి మండలానికి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారులు చైర్మనులుగా వ్యవహరించడం జరుగుతుందని, విద్యా శాఖ, అసోసియేషన్ క్రీడల విభాగం షెడ్యూల్ ప్రకారం క్రీడల నిర్వహణలో సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, యోగ, వాలిబల్, ఫుడ్ బాల్ క్రీడలు అలాగే జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పాటు మరి కొన్ని రకాల క్రీడలు ఉంటాయాని తెలిపారు. క్రీడా ప్రాంగణంలో మెడికల్ శిభిరం ఏర్పాటుతో పాటు క్రీడాల నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్ల పాత్ర కీలకమని అన్నారు. మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు, జిల్లా స్థాయిలో డిసెంబర్ 16 నుండి 21 వరకు అలాగే రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 27 నుండి వచ్చే జనవరి 2 వ తేదీ వరకు క్రీడలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ, అసోసియేషన్ మెంబెర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త శివాజీ మృతి

**నిర్మల్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మయూరి హెూటల్స్ అధినేత వెలగపూడి శివాజీ శనివారం రాత్రి మృతి చెందారు. తాత తండ్రుల కాలం నుంచి హెూటల్స్ వ్యాపారంలో పేరుగాంచిన కుటుంబం నుంచి వచ్చిన శివాజీ నిర్మల్ జిల్లా కేం ద్రంలో మయూరి హోటల్స్ విస్తరణలో కృషి చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అగ్రశ్రేణి హోటల్‌గా తీర్చిదిద్దారు. వ్యాపారంతో పాటు నిజామాబాద్ జిల్లాలో చేపల పరిశ్రమను నెలకొల్పారు. అందరితో సన్నిహితంగా ఉండే శివాజీ మృతితో నిర్మల్‌లో విషాదఛాయలు నెలకొన్నాయి. శివాజీ మృతికి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరిరావు సంతాపం ప్రకటించారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

**జన్నారం, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చదువుకునే సమయంలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్సెట్టిపేట సివిల్ కోర్టు న్యాయమూర్తి మహ్మమద్ అసదుల్లా ఫరీఫ్ అన్నారు. శనివారం జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర విద్యా సంస్థల అధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై స్టూడెంట్ల నుద్దేశించి ప్రసంగిచారు. సోషల్ మీడియాలో వచ్చిన రీల్స్ ను చూసి ఇద్దరు అమ్మయిలు ఇక్కడి నుండి హైదరాబాద్ వరకు వెల్లిన ఘటన గతంలో జరిగిందని అందువల్ల సోషల్ మీడియాలో జరుగు తున్న ప్రచారంను పూర్తిగా నమ్మవద్దని స్టూడెంట్లకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట బార్ ఆసోసియోషన్ ప్రెసిడెంట్ గడికోపుల కిరణ్, జనరల్ సెక్రటరీ రమేష్, ఏజీపీ సత్యం, రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, రాజారాం రెడ్డి, రవీందర్, రహమతుల్లా, సత్య గౌడ్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో
## రూ.13 కోట్ల 67లక్షలు జమ
### అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 67 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 14 వేల 191 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 1 వేయి 859 టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 914 మంది రైతుల ఖాతాలలో 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను
## సన్మానించిన అటవీ అధికారులు



**ఉట్నూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర వన్య ప్రాణి సంరక్షణ బోర్డు సభ్యుడిగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను ప్రభుత్వం నియమించిన విషయం అందరికి తెలిసిందే. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్సాయిపేట ఫారెస్ట్ రేంజ్ అధికారులు వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్మానించారు. ఎమ్మెల్యే అటవీ అధికారులతో పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు, బీట్ ఆఫీసర్‌లు ఉన్నారు.

## స్వచ్ఛత అవగాహన కార్యక్రమం..




**నస్పూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుల్లో స్వచ్ఛత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, కమీషనర్ చిట్యాల సతీష్, 19వ వార్డు కౌన్సిలర్ రేణిగుంట చంద్రశేఖర్, వినోద్,మెప్మా నాగరాజు, రిసోర్స్ పర్సన్ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతిగృహం తనిఖీ

**బోథ్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంను ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ వసంతరావు శని వారం సాయంత్రం ఏడున్నర గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో సామాగ్రి ని, విన్నియోగిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. అయితే హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ అవుతుండడంతో ముందు జాగ్రత్తగా ఈ తనిఖీలు నిర్వహించారు. భోజనాన్ని పరిశీ లించి విద్యార్థులకు వడ్డించారు.

## విద్యుత్ మోటార్ చోరీ..

**బోథ్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మర్లపల్లి గ్రామానికి చెందిన గాండ్ల కిష్టయ్య అనే రైతు యొక్క వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ మోటార్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కిష్టయ్య మాట్లాడుతూ రాత్రి రెండు గంటల సమయంలో పంటకు నీళ్లు పెడదామని మోటార్ దగ్గరకు వచ్చి చూసే సరికి మోటారు కనిపించలేదని 20వేల రూపాయలవిలువగల మోటార్‌ను నష్టపోవాల్సి వచ్చిందని, వేసిన పంటకి నీరు ఎలా పెట్టాలని రైతు కన్నీటి పర్యంతమయ్యాడు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మందమర్రి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలో ఒక కోటి 20 లక్షల నిధులు సీసీ రోడ్లు, ఒక కోటి 57 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించారు. పొన్నారం గ్రామంలో రూ.25. 89 లక్షలతో, స్కూల్ కపౌండ్ వాల్ నిర్మాణానికి చెన్నూరు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.





## సత్తాచాటిన గురుకుల విద్యార్థులు

**ఇచ్చోడ, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ ఎన్‌సీసీ క్యాంప్‌లో టిజిటిడబ్ల్యూయు, ఆర్‌జెసి బాయ్స్ ఇచ్చోడ పాఠశాలలోని పిల్ విద్యార్థులు 24 వ్యక్తిగత మెడల్స్‌ను సాధించారు. ఈ క్యాంపులో ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఇచ్చోడ పాఠశాల ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థులను అదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి అగస్టీన్, పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవర్ధన్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ భోజన్న, వైస్ ప్రిన్సిపాల్ వాణి అభినందించారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**జన్నారం, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొనకల్, దేవునిగూడా, కిష్టాపూర్ వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం రోజున తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఎండిన వడ్లనే వడ్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు తెలిపారు. శుక్రవారం కురిసిన వర్షం కారణంగా ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయో సమీక్షించారు, అలాగే తుఫాను కారణంగా వాతావరణంలో మార్పులు వస్తున్న కారణంగా కవర్లను దగ్గర ఉంచుకోవాలని రైతులకు తెలిపారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వడ్ల కొనుగోలు కేంద్రాల సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బుచ్చన్న ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్

**ఇచ్చోడ, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండల చిరకాల వాంఛ అయిన ప్రధాన రోడ్డు విస్తరణ పనులను శనివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు చౌరస్తాలలోని విగ్రహాల స్థలాలను పరిశీలించి తహశీల్దార్ కార్యాలయంలో స్థానికులతో మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులకు అందరూ సహకరించాలని, శివాజీ చౌక్ వద్ద వర్షపు నీటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికోసం విగ్రహం వద్ద ఉన్న బ్రిడ్జిని కూడా విస్తరించాల్సి ఉంటుందని దానికి అందరూ సహకరించాలన్నారు. ఏది చేసినా మన రవాణా సౌకర్యం మెరుగు కోసమేనని పార్టీలకు, కులాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేసుకుంటేనే మండల కేంద్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## గైర్హాజరు కార్మికుల హాజరు శాతాన్ని పెంచుకోవాలి



**మందమర్రి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
భూగర్భగనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతిఒక్క ఉద్యోగి,అధికారి పాటుపడాలని జనరల్ మేనేజర్ దేవేందర్ అన్నారు. ఏరియాలోని శాంతి ఖని, కేకే 5, ఆర్కె ఓసీ, కేకే ఓసీ గనులలో వివిధ డిపార్టుమెంటులలో కనీసం సంవత్సరంలో 100 మాస్టర్లు చేయని గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ నాడుతమ తల్లిదండ్రులు చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అదృష్టమని, ప్రతిఒక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరి సలేంద్ర సత్యనారయణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్.ఇ జయప్రకాష్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని పాల్గొన్నారు.

## ముసాయిదా జాబితా వెల్లడి



**ముథోల్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితాను ప్రచురించామని ఎంపీడీఓ శివ కుమార్ తెలిపారు. మండలంలోని 19 గ్రామపంచాయతిలలో 166 వార్డులు ఉన్నాయని, అందులో పురుషులు 13660, స్త్రీలు 14710 మంది,ఇతరులు 2 మొత్తం 28372 ఓటర్లు కలరని, మొత్తం 166 పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు అవసరమని ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రచురించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శిరీష, సీనియర్ అసిస్టెంట్ ఖాజా నజిమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించాలి




**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించాలని సంబంధిత అధికారులు, సర్వే సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల

### గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశం

సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సంబంధిత అధికారులు సీఈఓ, హౌసింగ్, ఆయా మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తదితరులతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్‌ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు.

ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. సోమవారం నుండి ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభించాలని, గడువులోగా పూర్తి చేయాలనీ క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై అన్ని




మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓల ను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, సీఈఓ జితేందర్, రవీందర్ పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
శనివారం హైదరాబాద్‌లోని అగ్రికల్చర్ కమిషనర్, డైరెక్టర్ గోపికి ఎంసిపిఐ (యు) నాయకులు వినతి పత్రం అందజేశారు. ఎంసీపీఐయు పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలోని రైతులు అధికంగా పత్తి పంట సాగు చేసుకుంటారని ఇక్కడ రైతులు సిసిఐ లో పత్తి అమ్మటకు రైతులు వెళ్తే దళారులు కుమ్మక్కై టోకెన్లు ఇవ్వకుండా బ్లాక్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గుర్తిస్తున్నారని నేరుగా దళారులు పత్తి కొనుగోలు చేస్తున్న తక్కువ రేటు ఇచ్చి సీసీఐ లో కుమ్మక్కై టోకెన్లు తీసుకుంటూ అధిక ధరలకు అమ్ముకుంటూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని గతంలో ఒక రైతు పండించిన పత్తికి గిట్టుబాటు ధర రాక కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారని ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా తగిన చర్యలు తీసుకొని పండించిన పత్తి రైతుకు న్యాయం చేయాలని అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను నియమించాలని, రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని విజ్ఞప్తి చేశారు.




## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



**జన్నారం, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం లోని తపాలాపూర్ గ్రామంలో హెచ్ఐవి వ్యాధి గురించి శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. హెచ్ఐవి వ్యాధి అనేది ఎలా సంక్రమిస్తుంది, అది రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు మరియు హెచ్ఐవి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్ సిఎస్ఓ, ఆంజనేయులు ఐసీటీసీ కౌన్సిలర్, సందీప్ ఎంఎల్‌హెచ్ కమలాకర్ హెల్త్ అసిస్టెంట్, రమేష్ పంచాయతీ కార్యదర్శి, సుధా లింకు వర్కర్, లలిత ఆశా కార్యకర్త గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**కడెం, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్టులో పట్టణ, గ్రామీణ ప్రజలకు అక్షరాస్యతా పై అవగాహన కల్పించేలా వాలంటీర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు సైతం ఆర్థిక అక్షరాస్యత వైపు అడుగులు వేసేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలందరికీ రోజు వారి జీవితంలో అవసరమయ్యే ఆర్థిక అంశాల అన్నింటిపై అవగాహనను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని, రైతులు, మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకునేలా వారికి వివరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఎఫ్ ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళ్లు, చేపల పెంపకం వంటి రంగాలలో, కుటీర పరిశ్రమ, వ్యాపార, కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వాలు అందించు వివిధ రకాల బీమా సదుపాయాలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళలకు పొదుపు ఆవశ్యకతను వివరించాలని సూచించారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, బీమా సదుపాయం, తదితర బ్యాంక్ సేవలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తారన్నారు. అంతకుముందు వీడ్స్ స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పార్థసారథి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవల వినియోగంపై ఏరియా కోఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కరదీపిక లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ అరుణ, ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ సంతోష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**విద్యాశాఖ కమిషన్ సభ్యుడు వెంకటేష్**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**

రాష్టంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేదిశగా విద్యా కమిషన్ ప్రత్యేకదృష్టి సారించిం దని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చార కొండ వెంకటేష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతం, మౌలికవసతుల కల్పనపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు అందిస్తున్న బోధన,వసతుల కల్పనపై రాష్ట్రమంతా పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని తెలిపారు. అంతకుముందు పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే, మోడల్‌స్కూల్, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా వంటగది, స్టోర్‌రూంలను పరిశీలించారు. నాణ్యమైనభోజనం అందుతుందా, ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ ఉదయబాబు, ఏడి గమేనియల్, జిల్లా సైన్స్ అధికారి మధుకర్, ఎస్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గిరిజనఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని విద్యాశాఖ కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ పేర్కొన్నారు. గిరిజన ఆశ్ర మపాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థిను లకు అందిస్తున్న భోజన, మంచినీటి వసతులపై విద్యార్థినులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. వంటకాలను పరిశీలించారు. విద్యార్థిని శైలజమృతికి కారణాలను అడిగితెలుసుకున్నారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. విద్యార్థినులకు సరిపడ మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు నిర్మించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థినులకు సరిపడా అదనపుగదులు, డైనింగ్‌హాల్, వంటగది నిర్మించేలా చూస్తామన్నారు.

# పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



**వాంకిడి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**

పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని పీసీసీఎఫ్ రాకేష్ మోహన్ డోబ్యాగ్ అన్నారు. శనివారం వాంకిడి మండలం గోయగాం సరిహద్దు ప్రాంతంలోని ఏకో బ్రిడ్జి పీసీసీఎఫ్ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలు సింగ్‌మేర్. డీఎఫ్ వో నీరజ్ కుమార్, ఫ్లైయిన్ స్కాడ్ వేణుబాబు, ఎఫ్ డీవో గోవింద్ చంద్ సర్దార్, ఎస్‌ఆర్వో రమాదేవిలతో కలిసి పరిశీలించారు. ఇటీవల ఏకో బ్రిడ్జి పై నుంచి పులి వెళ్లిన నేపథ్యంలో అడుగులను పరిశీలించారు. రోడ్డు దాటుతున్న క్రమంలో వన్యప్రాణు లకు ఎలాంటి హానీ జరగకుండా ఉండేందుకు అసంపూర్తిగా ఉన్న ఏకో బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జిల్లాలోని టైగర్ జోన్ సంరక్షణకు స్థానిక గిరిజన యువతకుటైగర్ జోన్‌పై అవగాహన కల్పించి వారి సహకారంతో వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

# ఉత్తమ ఫలితాల దిశగా కృషి చేయాలి

**కలెక్టర్ వెంకటేష్ దోత్రే..**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియట్ వార్షికపరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలపాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులతో వార్షికపరీ క్షల నిర్వహణ, ఫలితాలసాధనపై సమీక్షా సమా వేశం న్విహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే వార్షిక పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించి జిల్లాను ముందు వరుసలో ఉండేలా అధ్యాపకులు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. వార్షికపరీక్షలకు ఇంకా 80రోజులు మాత్రమే ఉన్నాయని, విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధంచేయాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అపో హలు, భయం లేకుండా పరీక్షలకు హాజరయ్యే విధంగా మనోధైర్యాన్ని కలిగించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశా లలో విద్యార్థులకు అదనపు



తరగతులు నిర్వహించాల న్నారు. విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని తెలిపారు. నషాముక్త్ భారత్ కింద కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాను గతంలోకంటే మెరుగైనస్థానంలో ఉండే విధంగా అంద రూ కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కళ్యాణి, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధి కారి సీతారాం, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ప్రజావిజయోత్సవాలు..

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తవుతు న్నందున రాష్ట్రంలో అమలుచేస్తున్న ఆరు గ్యారెం టీలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజ లందరికీ తెలిసేవిధంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రజావిజయోత్సవాలు సాంస్కృతిక ప్రదర్శనలు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. జిల్లాలో 15మండలాల్లో 57గ్రామాలతోపాటు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలలో సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

# కళ్లాల్లో తడిసిన ధాన్యం

**మంచిర్యాల, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**

శనివారం రాత్రి కురిసిన వర్షంతో జిల్లాలోని రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన వరి, పత్తి పంటలు చేతికి వచ్చే సమయంలో అకాల వర్షానికి తడిసి పోవడంతో నష్టం వాటిల్లింది. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని వేమనపల్లి, బెల్లంపల్లి, దండేపల్లి, జన్నారం మండలాల్లో అధిక నష్టం వాటిల్లి నట్లు తెలుస్తోంది. నాలుగైదు రోజులుగా వాతావరణం మబ్బులు పట్టి ఉండటంతో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ పంట నీళ్ల పాలయిందని రైతులు వాపోతున్నారు. రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రా లకు తరలించి, తేమ శాతం తగ్గించడానికి కళ్లాల్లో ఆరబెట్టారు. తేమ శాతం తగ్గనిదే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించరనే ఉద్దేశ్యంతో వర్ష సూచన ఉన్నప్పటికీ ఆరబోయక తప్పని పరిస్థితి నెలకొంది. మరోవైపు వరి పంట కోతకు వచ్చిన చోట్ల కూడా వర్షం కారణంగా నష్టం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయి. అలాగే పత్తి పంట సైతం పెద్ద ఎత్తున తడిసింది. పత్తి సేకరించే దశలో చెట్టుపైనే తడిసి ముద్దకావడంతో రైతులకు నష్టం వాటిల్లింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయడంతో జిల్లా వ్యాప్తంగా వరి పంటకు పెద్దగా నష్టం వాటిల్లలేదని తెలుస్తోంది. వానాకాలం సీజన్‌కు సంబం ధించి జిల్లాలో 1,60,605 ఎకరాల్లో వరి సాగు చేయగా 3,68,140 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. అందులో ప్రైవేటులో అమ్మకాలు, పంట నష్టాలు పోను కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించనున్నారు. మరోవైపు రైతులు కోసిన పంటను కోసినట్లుగా కళ్లాలకు తరలిస్తున్నారు. అక్కడ ఆరబెట్టి తేమ తగ్గగానే విక్రయిస్తున్నారు. జిల్లాలో మొత్తం 326 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం కాగా 315 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా శనివారం నాటికి 14,191 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ధాన్యానికి సంబంధించి రూ.13.67 కోట్లు 914 మంది రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీంతో కళ్లాల్లో పెద్దగా ధాన్యం లేక పోవడంతో నష్టం శాతం తగ్గింది. కొద్ది మొత్తం మాత్రమే కళ్లాల్లో ఆరబోసిన ఉండగా, రైతులు ముందు జాగ్రత్తగా టార్ఫాలిన్లు కప్పడంతో నష్టాన్ని నివారించగలిగారు. సన్నరకం సాగు చేసిన రైతులు పెద్ద మొత్తంలో ధాన్యాన్ని ప్రైవేటు మార్కెట్లో విక్రయిస్తున్నారు. సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాల్సిన అవసరం లేకుండానే పొలాల వద్దనే కాంటా పెడుతున్నారు. జిల్లాలో వానాకాలం సాగు ఆలస్యం కావడంతో ఇంకా పూర్తి స్థాయిలో పంట చేతికి రాలేదు. రైతులకు నష్టం పెద్దగా వాటిల్లలేదని సమాచారం. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం నిబంధనలు లేకుండా కొనుగోలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇల స్వర్గసీమ..

## వలస పక్షులు మన అతిథులు..





■ కవ్వాల్ టైగర్‌జోన్‌లో పక్షుల కిలకిలలు ■ ఏటా శీతాకాలంలో ఇరత దేశాల నుంచి వలస

■ అటవీ ప్రాంతంలో 300 రకాల పక్షులు ■ జనవరి వరకు వలస పక్షుల సందడి

■ బైసన్‌కుంట, మైసమ్మకుంట, ఘనిషెట్టి కుంట, కడెం ప్రాజెక్టు, కాగజ్‌నగర్ ప్రాంతాల్లో ఆవాసాలు

■ శీతాకాలంలో తమ సంతతిని పెంచుకోవాడానికి..

■ ఇప్పటికే జిల్లాకు చేరుకున్న ఔత్సాహికులు ■ కొత్త పక్షి జాతులు కనుగొనడమే లక్ష్యం

భూమి మీద కొన్ని వేల రకాల పక్షి జాతులు ఉన్నాయి.. మనుగడ సాగించేందుకు పక్షులు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తుంటాయి. సంతానోత్పత్తి కోసం వలసలు వెళుతుంటాయి. ఆయా ప్రాంతాలలు ఆహారం కొరత.. వాతావరణ పరిస్థితులు వంటి పలు కారణాలతో పక్షులు మరోచోటికి వలసపోతుంటాయి. 2019 ఏడాదిలో మే 14 ప్రపంచ వలస పక్షుల దినోత్సవం వచ్చింది. ప్రతి ఏటా మే నెలలో వచ్చే రెండో శనివారాన్ని ఈ దినోత్సవంగా జరుపుకుంటారు. ఫ్లెమింగోలు, స్టార్కు జాతి కొంగలు, పెలికాను పక్షులు, గద్ద వంటి అనేక జాతుల పక్షులు సుదూరం ప్రయాణిస్తాయి. ఆయా ప్రాంతాలకు వలస వచ్చే పక్షుల కోసం ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. వలస పక్షులకు ఆయా ప్రాంతాల అభివృద్ధితోనూ ముడిపడి ఉంటుంది.

వన్యప్రాణులకు నిలయంగా మారిన కవ్వాల్ పులుల రక్షిత ప్రదేశం ఇప్పుడు పక్షులకూ ఆవాసంగా మారుతోంది. వన్యప్రాణుల సంరక్షణతోపాటు పక్షి జాతి సంరక్షణకు అటవీ అధికారులు కంకణం కట్టుకున్నారు. వన్యప్రాణులతోపాటు ఎఫ్‌డీవో మాధవరావు పక్షుల రకాలను గుర్తించారు. ఈ క్రమంలో కవ్వాల్ పులుల రక్షిత ప్రదేశంలో రెండు వందలకు పైగా పక్షి జాతులున్నట్లు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 80 వరకు పక్షుల వివరాలను సేకరించారు. కుమ్రంభీం జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్‌లో అరుదైన పక్షులు సందడి చేస్తున్నాయి.. పెంచికల్‌పేట్, బెజ్జూర్, దహెగాం, కాగజ్‌నగర్, సిర్పూర్(టి) అడవుల్లో అనేక రకాల పక్షులు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి..

### వినసొంపుగా అరుపులు..

ఉదయం పూట అటవీ ప్రాంతంలోకి వెళ్తే పక్షుల కిలకిలలు గుండెను హత్తుకునేలా హాయినిస్తాయి. వినసొంపుగా వివిధ రకాల పక్షుల అరుపులు వినిపిస్తాయి. హైదరాబాద్‌కు చెందిన బర్డ్స్ వాచ్ ప్రతినిధులు కవ్వాల్‌లో అరుదైన పక్షులను గుర్తించారు. ఇలాంటి పక్షులు అరుదుగా కనిపిస్తాయని, ఇవి ఇతర దేశాలలో ఉంటాయన్నారు. జన్నారం అటవీ డివిజన్‌లో కొంగలు, ఉలీ నెక్‌డ్ స్పార్క్, పిచ్చుకలు, చిలుకలు, వడ్రంగి పిట్ట, చికుముకి పిట్ట, పాలపిట్ట, వల్చర్, అడవి పావురాలు, పిచ్చుకలు, గద్దలు, కింగ్‌ఫిషర్, కోకిల, గోరింక, గువ్వలు, బ్లాక్ నెక్‌డ్, ఇలా అనేక రకాల పక్షులు కవ్వాల్ టైగర్‌జోన్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

### పక్షిజాతిని రక్షించడం మన బాధ్యత..

మానవునికి తెలియకుండానే పక్షులు పరోక్షంగా సహకరిస్తాయి. గద్దలు, రాబంధులు మన పరిసరాలలో కళేబరాలను తిని పరోక్షంగా సహకారం అందిస్తాయి. పిచ్చుకలు, కొంగలు, మైనాలు, రైతుల పొలాల్లో కీటకాలు తింటాయి. జీవ వైవిధ్యంలో పక్షులు కూడా కీలకం. ఇలాంటి పక్షులు రోజురోజుకు అంతరించిపోతున్నాయి. వీటిని రక్షించాల్సిన అవసరం అందరిపై ఉంది.

### ఇండియన్ స్పాట్ బిల్‌డ్ డక్..

భారతీయ ఖండంలోని మంచినీటి వెట్లాండ్ల అంతటా వలస వెళ్లని బ్రీడ్ డక్. ఎర్రటి మచ్చ నుంచి బిల్లు అనే పేరు వచ్చింది. నీటిలో ఉన్నప్పుడు ఈ బాతును గుర్తించవచ్చు. ఒక వైపు తెల్లని చారతో విభిన్నంగా ఉంటుంది. అరుదుగా కనిపించే ఈబాతు కవ్వాల్ అడవుల్లోని నీటి కుంటలో కనిపించింది.

### యురేషియన్ వైజన్..

ఈపక్షి సముద్ర తీరాల్లో కనిపిస్తుంది. ఇది 42 నుంచి 52 సెం.మీ పొడవు ఉంటుంది. బాతు జాతికి చెందిన మారెకాలోని మూడు పావురాల జాతులలో ఇది ఒకటి. మగ బాతు బూడిదరంగు పార్శ్వాలతో వెనుక భాగం నల్లగా ఉంటుంది. మెడభాగం లేత ఎరుపు రంగులో ఉంటుంది. చలి కాలంలో తన సంతానోత్పత్తిని పెంపొందించడానికి ఈ ప్రాంతానికి వచ్చి వేసవిలో తన ప్రాంతానికి వెళ్తుంది.

### ఆసియన్ ఓపెన్‌బిల్..

ఈ పక్షులు కొంగలను పోలి ఉంటాయి. ఇవి 1.3 నుంచి 8 కేజీల వరకు బరువు, 81 సెం మీ పొడవు ఉంటాయి. సౌత్ అసియాలో ఉంటాయి. అరుదైన పక్షులు. ఇవి తెలుపు, నలుపు రంగులో ఉంటాయి. ఈ పక్షులు సైతం జన్నారం అడవుల్లో కనిపించాయి.

### కామన్ టీల్ డక్..

ఇది బాతు జాతికి చెందిన మరో పక్షి. ఇది ఐరోపా, ఆసియా దేశాలలో ఉంటుంది. లేత నీలి, ఆకుపచ్చ రంగులో ఉంటుంది. ఈ రంగులు తన కళ్లచుట్టూ ఉంటాయి. ఈ పక్షి అందంగా కనిపిస్తుంది. శీతాకాలంలో ఈ ప్రాంతానికి వచ్చి సంతానోత్పత్తి పెంచుకుని తిరిగి వెళుతుంది. జన్నారం అటవీ డివిజన్‌లోని బైసాన్‌కుంటలో ఈ పక్షి కనిపించగా అటవీ అధికారులు కెమెరాలో బంధించారు.

ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఆసియాసిలోని ఇతర దేశాలనుంచి పక్షులు అతిథులుగా వస్తున్నాయి.. ఈ పక్షులు శీతాకాలంలో ఇక్కడే ఉండి తమ సంతతిని పెంచుకుని తిరిగి వాటి ప్రాంతాలకు వెళ్తాయి..కవ్వాల్ పులుల రక్షిత ప్రదేశంలో 300లకు పైగా పక్షి జాతులున్నట్లు చెబుతున్నారు. వలస పక్షుల ప్రదేశాల రక్షణ గురించి ప్రచారం చేస్తూ స్తానికుల్లోనూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రపంచ వారసత్వ ప్రాంతాలకు వ్యర్థ పదార్థాలు, కాలుష్యం వంటి కారణంగా నష్టం జరుగుతుంది. ప్లాస్టిక్, ఇతర వస్తువులను ఇష్టానుసారం వేయకుండా వలస పక్షులను కాపాడాల్సిన బాధ్యత కూడా పర్యాటకులపై ఉందంటూ సూచించింది యూనెస్కో. ప్రపంచ వారసత్వ ప్రదేశాలు పక్షులకు విరామ స్థలాలుగా ఉంటున్నాయి. పలు వారసత్వ ప్రదేశాల్లో జల కాలుష్యం ప్రధాన సమస్యగా ఉంటుంది. ప్లాస్టిక్, పారిశ్రామిక వ్యర్థాలు పక్షుల ప్రాణాలకు ముప్పుగా మారాయి. జీవవైవిధ్యంలో, మానవుని మనుగడలో ముఖ్యపాత్ర వహిస్తున్న పక్షులను రక్షించేందుకు, వాటి ఆహార, నివాస, సంతానోత్పత్తి ప్రదేశాలను రక్షించే వీలుగా విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ లైనుల రూపకల్పన, నిర్మాణం జరగాలి.









# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య



- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి
- విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి...
- పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది..
- కుమ్రంభీం జిల్లాలో పర్యటించిన కమిషన్ చైర్మన్

**జైపూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందిస్తున్నట్లు తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఇందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం ఎలా ఉంది అని వాకబు చేశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలున్నాయా, వసతులపై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టాయిలెట్లు, సైన్స్‌ల్యాబ్, తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం అమలు, వంటశాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులతో కరచాలనం చేసి ఓటమి, గెలుపులు సహజమని, వాటిని పట్టించుకోకుండా క్రీడల్లో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా విద్యాధికారి యాదయ్య, మండల విద్యాధికారి శ్రీనివాస్, కార్యదర్శి సుమన్ ఉన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి...**
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించారు. మూత్రశాలలు, పాఠశాలల పరిసరాలను, తాగునీటి వసతిని పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని సూచించారు. మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యాశాఖ చైర్మన్‌కు యువకులు విన్నవించారు. డీఈవో యాదయ్య, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణమూర్తి, చౌదరి, ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీనివాస్, తిరుపతి ఉన్నారు.

**విద్యార్థులతో మాట్లాడిన మురళి....**
విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల, బాలికల హాస్టల్, కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా మోడల్ స్కూల్‌కు వచ్చిన ఆయన పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, హాజరు శాతంపై వివరాలు నమోదు చేసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌తోపాటు ఉపాధ్యాయులను అడిగారు. అదనపు గదులు, ల్యాబ్ సమస్యలను విద్యా కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళారు. 6వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి పాఠ్యాంశాన్ని చదివించారు. బేస్‌లైన్ టెస్టులు పెట్టాలని ఆదేశించారు. విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని, 7వ తరగతి విద్యార్థులకు సైతం పదో తరగతి మాదిరిగానే పరీక్షలు పెట్టాలని, ఉత్తీర్ణులు కానట్లయితే మరో రెండు నెలలు ప్రత్యేకంగా బోధించి పరీక్షలు పెట్టి ఉత్తీర్ణత సాధించాకేపై తరగతులకు పంపిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బాలికల హాస్టల్‌ను పరిశీలించిన ఆయన విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. ఇదే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పాఠశాలను సందర్శించిన 6వ తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. డీఈవో యాదయ్య, డీఐఈవో అంజయ్య, సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఎంఈవో వెంకటేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో కనిపించిన అత్యంత అరుదైన పక్షులు










సృష్టిలో అత్యంత సుదీర్ఘమైన దూరం వలస వెళ్లే పక్షి అర్కిటిక్ టెర్న్. 28 నుంచి 39 సెంటీమీటర్ల పొడవు ఉండే ఈ పక్షి రెక్క చాచితే దాదాపు 75 సెంటీమీటర్లుంటుంది. ఆహారం కోసం, సంతానోత్పత్తిలో భాగంగా పొదగడం కోసం ఈ జాతి పక్షులు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తాయి. ఈ జాతి పక్షులు ఆర్కిటిక్ ఉత్తర భాగంలోని గ్రీన్‌లాండ్ నుంచి అంటార్కిటికాలోని వెడెల్ సీ వరకూ ప్రయాణిస్తాయి. అంటే దాదాపు 90 వేల కిలోమీటర్లన్నమాట! ఇప్పటి వరకూ గుర్తించిన పక్షుల వలసల్లో అత్యంత దూరం ప్రయాణించే పక్షి ఇదే. ఈ పక్షి దాదాపు 30 యేళ్ల పాటు జీవిస్తుంది. ఆహారం కోసం సముద్రాల మీదే ఆధారపడుతుంది. చేపలను ఇష్టంగా భుజిస్తుంది.


ఎటైనా జంటగా : బార్ హెడెడ్ గూస్


తిండి కోసం: తినడానికి సిద్ధమవుతున్న వైట్ రంప్‌డ్ మునియా


ముక్కుపైన కిరీటం.. ముచ్చటై సోయగం : పేయిర్డ్ హార్న్ బిల్


ఇంద్రధనస్సు రంగులన్నీ నా సొంతం : క్యాప్‌డ్ కింగ్‌ఫిషర్

# నూతన చట్టాల ద్వారా వేగంగా కేసుల దర్యాప్తు



- నూతన పరిజ్ఞానంతో బాధితులకు సత్వర న్యాయం
- ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొత్త చట్టాల పై పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్ల రైటర్లకు, సిసిటిఎన్ఎస్ రైటర్లకు, కోర్టు డ్యూటీ అధికారులకు, న్యాయ నిపుణులు ఎస్సీ ,ఎస్టీ కోర్టు అదిలాబాద్ పీపీ రమణారెడ్డి, ఆసిఫాబాద్ డిస్ట్రిక్ కోర్ట్ పి పి జగన్మోహన్ రావు, పోక్సో కోర్ట్ ఆసిఫాబాద్ పీపీ జీవిఎస్ ప్రసాద్ తో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు నూతన చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుక వచ్చిన నూతన నేర న్యాయ చట్టాలు-2023 ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయడం తో పాటు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది.కావున నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగాహన కలిగి ఉండాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వచ్చాయని, ప్రజలకి మరింత సమర్ధవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం నూతన చట్టాలలో కల్పించబడిందని అన్నారు. జిల్లా లోని అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండేందుకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అయినప్పటికీ న్యాయ నిపుణుల చేత అవసరమైనప్పుడు ఒరియెంటేషన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. నూతన సెక్షన్లను ప్రతి ఒక్కరూ కూలంకషంగా నేర్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలుగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షల విధింపు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు పలు అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, రైటర్స్ నూతన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమం లో జాగ్రత్తగా ఉంటూ ఒకటికి రెండు సార్లు విశ్లేషించుకుంటూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. అనంతరం పిపి రమణారెడ్డి కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు,సిబ్బందికి వివరించడం తో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కేసుల కన్వెన్షన్ లో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఏదైనా కేసులో కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మొదలు విచారణ మరియు కన్వెన్షన్ అయ్యేవరకు పోలీసుల పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా నూతన చట్టాల ప్రకారం ఏదైనా కేసు విచారణలో కోర్టులో ఎదురైతున్న వివిధ సమస్యలను పోలీసు అధికారులకు వివరించి వాటిని నివృత్తి చేయడంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా ఎన్ డి పి ఎస్ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ కరుణాకర్, సిఐలు బుద్ధ స్వామి, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, స్టేషన్ రైటర్లు, సిసిటిఎన్ఎస్ రైటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ - రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మైన్స్ అండ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరపత్రి అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. త్వరలోనే రైతులకు రైతు భరోసా కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు జరుపుకున్నందుకు ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఆకుల వెంకగౌడ్, జంగిలి శంకర్, పరిమి సురేష్, జన్నారపుశంకర్, కడెం, పెంబి, దాస్తురాబాద్, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## సీఎంను కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

**ఆదిలాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్ కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులందరూ రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నేతృత్వంలో సీఎం ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు సీఎం రేవంత్ దిశా నిర్దేశం చేశారు. కష్టపడి పని చేయండి పార్టీ, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## పులి నోటి నుంచి బయటపడిన ఆవు



**వేమనపల్లి, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** సంపుటం గ్రామానికి చెందిన కుడే హన్మయ్య అనే రైతుకు చెందిన గేదెపై శనివారం పులి దాడి చేసింది. ఒడ్డుగూడెం బీట్ పరిధిలో గల శివారులో పశువులు మేత మేస్తుండగా మధ్యాహ్నం గేదెపై పులి దాడి చేసింది. కానీ ఆవు తప్పించుకొని ఇంటికి వచ్చింది. అటవీశాఖ అధికారులు ఘటనాస్థలాన్ని సందర్శించి పులిదాడి చేసినట్లుగా నిర్ధారించారు.

## మంచిర్యాలలో ట్రాఫిక్ విధుల్లో మందు బాబులు




**మంచిర్యాల, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు బడిన మందు బాబులకు శనివారం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కల్పించారు. మంచిర్యాల పట్టణ ట్రాఫిక్ సీఐ సత్యానారాయణ. ఈ మధ్యకాలంలో మద్యం సేవించి వాహనన్ని నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారిని శుక్రవారం మంచిర్యాల కోర్టులో హాజరు పరుచగ సెకండ్ అడిషనల్ జూనియర్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిరోషా ఎనిమిది మందికి జైలు శిక్ష , మరో పది మందికి పది రోజుల పాటు తదితర ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పును ఇచ్చారని ఈ మేరకు శనివారం మంచిర్యాల పట్టణం లోని పలు చోట్ల మందు బాబులకు ట్రాఫిక్ విధులను కేటాయించి శిక్షను అమలు పరచినట్లు పేర్కొన్నారు.సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనం నడుపుతున్నపుడు తప్పనిసరిగా హెల్మెట్, ఫోర్ విల్లర్లో ప్రయానించేటపుడు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో 100 శాతం లోపు వచ్చిన వారికి ఫైన్, ఆ పైన వచ్చిన వారికి తదితర శిక్షలు అమలుపరుస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నందయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రాబంధుల ఆవాస ప్రాంతాన్ని పరిశీలించిన పీసీసీఎఫ్

**బెజ్జూర్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** పెంచికలపేట రేంజ్‌లోని రాబందుల ఆవాస ప్రాంతాన్ని పీసీసీఎఫ్ ఆర్కే డోబ్రేయల్ శనివారం సాయంత్రం పరిశీలించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా పెంచికల్పేట్ రేంజ్ లో పిసిసిఎఫ్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఫారెస్ట్ ఫోర్స్ హెడ్ డోబ్రియాల్ కొండపల్లి అటవీ ప్రాంతం, పెంచికలపేట బీట్‌లోగల బోల్ మెత్తం గడ్డి క్షేత్రం, టైగర్ మ్యుమెంట్ ఏరియా, గుండెపల్లి బేస్ క్యాంప్, పాలరాపు గుట్ట ప్రసిద్ధ రాబందుల ఆవాసాలు పరి శీలించారు. ఆయన వెంట స్టేట్ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ ఏలూసింగ్ మేరు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, టిబ్రేవాల్ కాగజ్ నగర్ డివిజన్ అధికారి వినయ్ కుమార్ సాహు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్ జిల్లాలో ఓ మోస్తరు వర్షం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** జిల్లాలో శనివారం ఓ మోస్తరు వర్షంకురిసింది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతో పాటు కెరమెరి, వాంకిడి, రెబ్బెన, లింగాపూర్, దహెగాం, పెంచికల్‌పేట మండ లాల్లో వర్షంకురిసింది. జిల్లాలో కురిసిన వర్షానికి దహెగాం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన వరిధాన్యం తడిసిపోయింది. ధాన్యం కొనుగోలే కేంద్రాల్లోని ధాన్యం కూడా వర్షం పడడంతో తడిసిపోయింది. ఆసిఫాబాద్‌లో కురిసిన వర్షానికి వరదనీరు రోడ్లపై వచ్చిచేరింది. జిల్లాలో కురిసిన వర్షానికి పత్తిపంట ఎరివేతకు అటంకం కలిగింది. కాగజ్ నగర్ పట్టణంలో కాలనీలో ఉన్న అంతర్గతరోడ్లు బురదమయం అయ్యాయి. చిరువ్యాపారులు ఇబ్బందిపడ్డారు.



# క్రీడా స్ఫూర్తితో పోటీలలో విజయం సాధించాలి

## సి.ఎం. కప్-2024 క్రీడా పోటీలను ప్రారంభించిన కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత సమాచారం)** క్రీడాకారులు తాము పాల్గొనే పోటీలలో క్రీడాస్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలో భాగంగా శనివారం ఆసిఫాబాద్ మండలంలోని వట్టివాగు, ఆర్ఆర్ కాలనీ (పాడింబండ) గ్రామాలలో గ్రామపంచాయతీ స్థాయి సి.ఎం. కప్-2024 క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. కప్-2024 క్రీడా పోటీలను గ్రామపంచాయతీ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలలో నిర్వహించి ఆయా స్థాయిలలో ఉత్తమ ప్రతిభతో మెరుగైన ప్రదర్శన ఇచ్చిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఆటలలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని, తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేదని, జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ క్రీడాభివృద్ధి అధికారి మీనారెడ్డి, పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**ఈవీఎంల భద్రతకు పటిష్ఠ బందోబస్తు..**

జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు గోదాం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శని వారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో సాధారణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం వద్ద పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టామన్నారు. సీసీకెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. 24గంటలు, సీసీకెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటాని తెలిపారు.